# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**శుక్రవారం, డిసెంబరు 10, 2010**

**13 వ శా. స. VI సమావేశం, వాల్యూం -- VIII నంబరు -- 1**

**శక సంవత్సరం - 1932, అగ్రహాయణం - 19**

## FRIDAY, THE 10th DECEMBER, 2010

**13 L.A. VI SESSION, VOL—VIII No. - 1**

***19 - Agrahayan, 1932 - S.E.***

#


శాసనసభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ పి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయరాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ : )**

**(6వ సమావేశం : మొదటి రోజు)**

శుక్రవారం, డిసెంబరు **10, 2010**

సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

3. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

4. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

5. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

6. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

0000000000000

## సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది
## ( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

### సభా కార్యక్రమం
### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR.DEPUTY SPEAKER: - Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by E. Rajender garu and others regarding the issue of withdrawal of cases booked against students and agitators of Telangana is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the issue of fast undertaken by Sri Manda Krishna Madiga for categorisation of S.Cs. is disallowed.

Now, Papers are deemed to have been laid on the table.

### సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1) A copy of the Greater Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 2010 (A.P. Ordinance No.8 of 2010), as required under Clause 2(a) of article 213 of the Constitution of India.

2) A copy of the Andhra Pradesh Micro Finance Institutions (Regulation of Money Lending) Ordinance, 2010 (A.P.Ordinance No.9 of 2010), as required under Clause 2(a) of article 213 of the Constitution of India.

3) A copy of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 2010 (A.P. Ordinance No.10 of 2010), as required under Clause 2(a) of article 213 of the Constitution of India.

4) A copy of the Andhra Pradesh Universities Acts (Amendment) Ordinance, 2010 (A.P. Ordinance No.11 of 2010), as required under Clause 2(a) of article 213 of the Constitution of India.

5) A copy of the Andhra Pradesh Exhibition of Films on Television Screen through Video Cassette Recorders (Regulation) (Second Amendment) Ordinance, 2010 (A.P. Ordinance No. 12 of 2010), as required under Clause 2(a) of article 213 of the Constitution of India.

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

( తమ తమ సీట్లలో నిలబడి " అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలి" అంటూ నినాదాలు చేస్తున్న టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన సభ్యుల చేత; "రైతుల సమస్యలను పరిష్కరించాలి" అంటూ నినాదాలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల చేత అంతరాయం)

ప్రధానంగా మనం బి.ఏ.సి సమావేశంలో నిర్ణయించుకున్న మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించుకుందామనుకొని ప్రశ్నోత్తరాలను పక్కన బెట్టి ఈ సమస్య పైన చర్చించుకుందామని అందరం నిర్ణయించుకున్నాము.

(ఈ సమయంలో టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వచ్చారు)

Let us go into the main subject. ఈ రోజు రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించుకుందామని అందరూ ఒప్పుకున్నారు. దయచేసి సహకరించండి.

(టి.ఆర్.ఎస్, తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులచే తీవ్ర అంతరాయం)

దయచేసి అందరూ కూర్చోండి. Please sit down.

(అంతరాయం)

I request all the Members to please resume your seats. ఆ సమస్య పైనే మనం చర్చించుకుందాము. దయచేసి please sit down. I request all the Members to co-operate.

శ్రీ టి. హరీష్ రావు (సిద్దిపేట) (పోడియం వద్ద ఉండి) : విద్యార్థులు జైలులో ఉన్నారు. మళ్లీ కొత్త కేసులు పెడుతున్నారు. విద్యార్థిలోకం బయపడుతుంది. ఈ కేసులు ఎత్తివేస్తారా లేదా?

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : ఒక్క నిమిషం వినండి. ప్రభుత్వం స్పందించే విధంగా మనం వారిని కోరుదాము. Please resume your seats. I will ask the Government to intervene.

(టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దనే ఉండి "ఎస్.సి, ఎస్.టి లపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి", ఎస్.సి విద్యార్థులపై ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసులా ! సిగ్గు, సిగ్గు " అంటూ నినాదాలు చేయసాగారు)

You go back. I will ask the Minister to respond. మంత్రి గారు ప్రభుత్వం వైపు నుండి రెస్పాండ్ అవుతారు. Please resume your seats. The House is not in order. రామారావు గారు, వినండి. Please resume your seats. మంత్రి గారు స్పందిస్తారు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు(శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి) : సభ్యులు వారి వారి సీట్లలోకి వెళ్తే మేము చెబుతాము. సభను సజావుగా నడిపేందుకు నిన్న బి.ఏ.సిలో గౌరవ ప్రతిపక్షనాయకులందరూ ఒప్పుకోవడం జరిగింది. అన్ని సమస్యల పైన ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడానికి సిద్ధంగా ఉంది. విద్యార్థులు, ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసుల విషయంలో నిన్న బి.ఏ.సి. లో చెప్పడం జరిగింది.

(అక్రమ కేసులా అంటూ టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

కేసుల విషయంలో..... ప్రభుత్వ స్టేట్‌మెంట్ పరంగా కదా.... ఎప్పుడైతే స్పీకర్ గారు సమయం ఇవ్వడం జరుగుతుందో అప్పుడు సంబంధిత మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని చెబుతున్నాను. దయచేసి అందరూ సహకరించాలని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: Government has come forward to issue the Statement. దయచేసి మీరు సహకరించండి. ప్రభుత్వం తరపు నుండి స్పందన వచ్చింది.

శ్రీ డి. శ్రీధర్ బాబు : ప్రధానంగా వరదలు, సైక్లోన్ తీవ్రతను, రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని అందరి అనుమతితో క్వశ్చన్ అవర్‌ని డిఫర్ చేయడం జరిగింది. అందరూ సహకరిస్తే రైతులకు సంబంధించిన సమస్యలను పూర్తి స్థాయిలో చర్చించి, వారిచ్చే మంచి సలహాలను, అభిప్రాయాలను తీసుకొని రాష్ట్రప్రభుత్వం ఈ రైతాంగ సోదరులకు మేలు చేసే కార్యక్రమం చేయడం జరుగుతోంది. దయచేసి అందరూ సహకరించాలని కోరుతున్నాను.

(టి.ఆర్.ఎస్ శాసనసభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER: Listen to me.

(అంతరాయం)

The House should come into order. దయచేసి మీరు సహకరించండి. Please go back to your seats. దయచేసి సహకరించండి. Please go back to your seats.

(అంతరాయం)

దయచేసి సహకరించండి.

(Continued interruptions)

The House is adjourned for 15 minutes.

**(The House then adjourned for 15 minutes at 10.09 AM)**

ఉ.10.40

(సభ తిరిగి 10.45 గంటలకు సమావేశమైనది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఉపసభాపతి ఉన్నారు)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(తె.రా.స సభ్యులు పోడియంవద్దనే ఉండి 'విద్యార్థులపై పెట్టిన కేసులను తొలగించాలి' అని, 'జై తెలంగాణ' 'జై జై తెలంగాణ' అని నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి సహకరించండి. Please go back to your seats. I request the Hon'ble Members to cooperate. దయచేసి కూర్చోండి. ప్రభుత్వం దీన్ని గురించి స్పందించడానికి సిద్ధమైనపుడు..............

('జై తెలంగాణ', 'జై జై తెలంగాణ' అని తె.రా.స. సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

('ఎస్సీ విద్యార్థులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు – సిగ్గు, సిగ్గు' అని, 'విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి' అని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

Rajender Garu, The House should come to order first. How can I give the mike? సభ ఆర్డర్‌లోకి వస్తే మీరు మాట్లాడగలుగుతారు. దీన్ని గురించి ప్రభుత్వం స్పందించడానికి సిద్ధమైనపుడు దయచేసి మీరు కూడా స్పందించండి. I request the Members to please go back to your seats. దీన్ని గురించి చర్చించవచ్చు. ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉంది Government is already ready to make a statement. . They have come forward . దయచేసి మీరు సహకరించండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు కూడా తమ తమ సీట్ల నుంచి లేచి నిలబడి 'విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి' అని నినాదాలు చేయసాగారు)

House should come into order. I request the members please go back to your seats.

Rajender garu, you request the members to go back to their seats.

('కేంద్ర హోంమంత్రి చిదంబరంగారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి' అని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

I request the members one more time. Please go back to your seats. Please resume your seats. అందరి కోరిక మేరకు Government has already come forward to make a statement. ముందు మీరు సభను సజావుగా నడవనీయండి. We can have the business of the day.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు పోడియంలోకి వచ్చారు)

Rama Rao Garu, I agree with you. First, let the House come into order. We can't run the House like this. మీరు మీ మీ స్థానాలకు వెళ్లండి. Please go back to your seats. We have to bring the House to order. I request the Hon'ble Members please go back to your seats.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): (మైక్ లేకుండా) దయచేసి మైక్ ఇవ్వండి.

MR.DEPUTY SPEAKER: Minister for Legislative Affairs.

శ్రీ డి.శ్రీధర్ బాబు: ఈ రోజు ప్రతి సమస్యపై బి.ఎ.సి.లో నిర్ణయించిన మేరకు డిస్కస్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. Let the House come to order. Through you, we request the Hon'ble Members, please cooperate and that sanctity and dignity of the House should be restored.

MR.DEPUTY SPEAKER: Please go back to your seats. Government has already come forward to say that they are willing to make a statement. Please resume your seats.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు వెల్‌లోకి వచ్చి "సభ సజావుగా నడవడానికి సూచనలిస్తుంటే తీసుకోకపోతే ఎలా" అని అన్నారు)

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు తిరిగి తన స్థానానికి వెళ్లారు)

శ్రీ రేవూరి ప్రకాశ్‌రెడ్డి(నరసంపేట): (మైక్ లేకుండా) సభ నడవడానికి సలహా తీసుకోరా?

ఉ.10.50

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్ద ఉన్నారు)

MR.DEPUTY SPEAKER: You should cooperate. First day of the session I think we should let the House run. Please cooperate. Let the House come into order.

శ్రీ రేవూరి ప్రకాశ్‌రెడ్డి(మైకు లేకుండా) : సార్ లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

MR.DEPUTY SPEAKER: After the House comes into order; I will take the opinion of all the Party Leaders.

(Interruptions)

స్టేట్‌మెంటు ఇస్తామని ఇంతకు ముందే చెప్పారు. ఇవాళ మన అజెండాలో రైతుల సమస్య పైన వరద నష్టం జరిగిన రైతులను ఆదుకునే విధంగా హౌస్‌లో చర్చించుకుందామని ప్రశ్నోత్తరాల సమయం కూడా పోస్ట్‌పోన్ చేసుకున్నాం. Unless you request your Members to come back to seats, House is restored to order, I cannot run the House. I request all the Members please resume your seats. I will definitely take the opinion of the all-party leaders. Even the Leader of the Opposition wants to talk, I will definitely give him time to talk.

(Interruptions)

Please resume your seats. I will take the opinion of all the Leaders.

(Interruptions)

Let the House come into order. When the House is not in order we cannot transact any Business. Please resume your seats.

(ఈ సందర్భంలో పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులు తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు (కుప్పం): అధ్యక్షా, విద్యార్థులపైన పెట్టిన కేసుల గురించి ఆ రోజు పార్లమెంటులో చిదంబరం గారు చెప్పారు. కేంద్ర మంత్రి గారు చెప్పిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం కూడా కేసులన్నీ విత్‌డ్రా చేస్తామని అనేక సార్లు చెప్పింది. చదువుకునే పిల్లల మీద కేసులు పెట్టడం కరెక్ట్ కాదు. టెన్షన్ క్రియేట్ చేయడం కూడా కరెక్ట్ కాదు. వెంటనే కేసులన్నీ విత్‌డ్రా చేయవలసిందిగా మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. విద్యార్థులు ఆవేదనకు గురి కాకుండా కేసులను విత్‌డ్రా చేయాలి. దాని మీద చర్చ కూడా అవసరమే. ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు కాబట్టి కేసులను విత్‌డ్రా చేస్తున్నామని ఒక మాట చెబితే తరువాత ఎజెండాలో ఉన్న సబ్జెక్ట్ మీద చర్చించుకోవచ్చు.

శ్రీ కె.చిరంజీవి (తిరుపతి) : అధ్యక్షా, విద్యార్థులు ఉద్యమాల్లో పాల్గొనడం సహజం. అలాంటి కోపోద్రిక్త వాతావరణంలో కొన్ని అనుకోని సంఘటనలు జరగటం సహజంగా తీసుకుంటే ఈ కేసులను ఎత్తివేయడమనేది సముచితమని మేము భావిస్తున్నాం. ప్రాంతాల కతీతంగా ఏ ప్రాంతంలో విద్యార్థుల మీద కేసులు పెట్టినా సరే వాళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, వాళ్ల భవిష్యత్తుకు భంగం వాటిల్లకుండా, వాళ్ల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అన్ని ప్రాంతాల్లోనూ విద్యార్థుల మీద కేసులు ఎత్తివేయాలని ప్రజారాజ్యం పార్టీ తరఫున కోరుకుంటున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఈరోజు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం. ఒక శుభదినం. ఉస్మానియా యూనివర్సిటీ లాంటి క్యాంపస్‌లలో పిహెచ్‌డీ చదివే విద్యార్థుల మీద బందిపోట్ల మీద పెట్టే కేసులు,

టెర్రరిస్టులమీద పెట్టే కేసులు పెట్టారు. ఎంత అవమానకరమంటే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మీదనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన చరిత్ర ఉంది. చాలా అసత్యంతో కూడుకున్న కేసులు, అవాస్తవంతో కూడుకున్న కేసులు, ఎంత నికృష్టంగా విద్యార్థి లోకాన్ని అణచి వేయాలని పెట్టిన కేసులో దాని ద్వారా అర్థమవుతున్నది. అందుకనే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకాలంలో పాల్గొన్న ఉద్యమకారులందరి మీద అది ఏ ప్రాంతమైనా సరే కేసులన్నీ బేషరతుగా ఎత్తివేస్తామని ప్రభుత్వం గతంలో ఏదైతే మాట ఇచ్చిందో ఆ మాట తక్షణమే అమలు వేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మెయిన్ డిమాండ్ మీద మాట్లాడండి. Please don't go to further things.

శ్రీ ఈటెల రాజేందర్ ః అధ్యక్షా, ఒక్కొక్క విద్యార్థి మీద 75 నుంచి 150 కేసులు పెట్టారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః మీరు వివరాల్లోకి వెళ్లవద్దు. We are just taking opinion.

శ్రీ ఈటెల రాజేందర్ః ప్రభుత్వం ఇలాంటి సందర్భాల్లో అనేకసార్లు కేసులను ఎత్తివేసిన సందర్భాలున్నాయి. ఈ విషయంలో కూడా మాట ఇవ్వడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో ఇక్కడే ఉన్న మాజీ హోంమంత్రి జానారెడ్డి గారిని, ప్రస్తుత హోంమంత్రి గారిని అపాయింట్ చేయడం జరిగింది. వారు కూడా స్పష్టంగా కేసులు ఎత్తివేస్తామని చెప్పారు. నాకు తెలిసి ఈ శాసన సభలో అన్ని పార్టీల వాళ్లు ఏకగ్రీవంగా అంగీకరించిన తరువాత తక్షణమే ప్రభుత్వం నుంచి ఒక స్టేట్‌మెంటు ఇవ్వాలని కోరుతున్నాను. అన్ని ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల మీద కేసులు ఎత్తివేయాలని కోరుతున్నాను.

AKBARUDDIN OWAISI(Chandrayangutta):

جناب اکبرالدین اویسی: محترم ڈپٹی اسپیکر صاحب! یہ مقدمات جو واپس لینے کا مطالبہ ہورہا ہے، اس میں پہلے بھی تیقن دیا گیا تھا کہ جہاں پر بھی طلباء ہوں، چاہے وہ آندھرا کے ہوں، رائلسیما کے ہوں یا تلنگانہ کے ہوں، ان کے مقدمات کو واپس لیا جائے گا، اور اس کے ساتھ ہی ساتھ یہ بھی کہا جارہا ہے کہ اگر طلباء جیلوں میں پڑے رہیں تو ان کی زندگی خراب ہوگی، ان کا مستقبل خراب ہوگا۔ ڈپٹی اسپیکر صاحب! ابھی میں نے آپ کو یہ کہتے ہوئے سنا کہ وزیر داخلہ حکومت کی جانب سے اس موضوع پر ایک Statement دیں گی۔ تو جو Statement دیا جائے گا تو میرا اور میری پارٹی کا مطالبہ ہے کہ اس Statement میں حالیہ عرصہ میں شہر حیدرآباد میں جو فرقہ وارانہ فسادات ہوئے، اس میں 410 لڑکوں پر کیسس بک کئے گئے جن میں سے تقریباً 150 طلباء ہیں، آپ ان کے تعلق سے بھی بولئے، اور اگر آپ ان کیسس کو withdraw کررہے ہیں، تو ان کیسس کو بھی withdraw کیجئے۔ شہر حیدرآباد میں مسلمان لڑکوں پر دس دس، پندرہ پندرہ، بیس بیس کیسس بک کئے گئے، جن کی bail کے لئے 42 لاکھ روپئے ادا کئے گئے، اور ابھی بھی شہر میں 150-200 لڑکے پریشان گھوم رہے ہیں۔ ان کیسس کے ساتھ ہمارا مطالبہ ہے کہ حالیہ عرصہ میں حیدرآباد میں جو فسادات ہوئے، ان میں مسلمان لڑکوں پر جو کیسس بک ہوئے، ان کو بھی واپس لینا چاہئے۔ مکہ مسجد بم دھماکہ کے بعد پچاس مسلم لڑکوں کو دھماکہ کرنے کے الزام میں گرفتار کرکے جیلوں میں ڈالا گیا۔ ڈپٹی اسپیکر صاحب! اس بم دھماکہ کے پیچھے کس کا ہاتھ تھا، سب پر واضح ہوچکا ہے، کہ اس میں مسلمان لڑکے ملوث نہیں تھے۔ حکومت کو چاہئے کہ ان کیسس کو بھی withdraw کرتے ہوئے جن مسلم لڑکوں پر غلط کیسس بک ہوئے، اس پر معافی مانگے، اور حکومت کی جانب سے جو Statement آئے گا، میں درخواست کرتا ہوں کہ اس میں ان مسلم لڑکوں کے کیسس کو بھی شامل کیا جائے۔ شکریہ۔

శ్రీ గుండా మల్లేష్ (బెల్లంపల్లి): సార్, మన రాష్ట్రంలో విద్యార్థులు జరిపిన మహా ఆందోళన ఫలితంగా తీవ్రమైన పరిణామాలు ఏర్పడ్డాయి. కేంద్ర ప్రభుత్వం స్పందించింది. చిదంబరం గారే నేరుగా ఈ రాష్ట్రంలో ఏ విద్యార్థుల మీదైతే కేసులు పెట్టబడ్డాయో ఆ కేసులు ఎత్తివేయబడతాయని స్పష్టమైన ప్రకటన చేశారు. దానికి మన ప్రభుత్వం కూడా అంగీకరించింది. నేను తమరి ద్వారా మనవి చేసేదేమంటే, ఈ రోజు విద్యార్థుల మనస్సులు తీవ్రమైన గాయంతో ఉన్నాయి. ఈ నెలలోనే మరో ఘటన జరగబోతున్నది. అంత కంటే ముందే ఈ ప్రభుత్వం ఈ సమస్యలను నివారించడానికి పరిష్కార మార్గాలను అన్వేషించ వలసిన అవసరం ఉన్నది. ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అని కాకుండా రాష్ట్రంలో విద్యార్థుల మీద పెట్టిన కేసులన్నింటినీ ఎత్తివేస్తామనే మాటను ముఖ్యమంత్రి గారే స్వయంగా నిన్న బి.ఎ.సి. మీటింగ్‌లో చెప్పారు. స్పీకర్ స్థానంలో ఉన్న వారు ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి వారికి నా అభినందనలు. వారు ఈ వేదికను వినియోగించుకుని ఒక మంచి వాతావరణాన్ని క్రియేట్ చేయడానికి ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ఈ రోజు కొత్తగా చేస్తున్న డిమాండ్ కాదు ఇది. గత అనేక రోజులుగా చేస్తున్న డిమాండ్. తేది 09.12.2009 న కేసులు విత్‌డ్రా చేస్తామని ఈ దేశ హోం శాఖా మంత్రి చిదంబరం గారు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ చెప్పడం జరిగింది.

ఉ.11.00

కేంద్ర హోం శాఖా మంత్రి చిదంబరం గారు తేది.9-12-2009న విద్యార్థులపైన పెట్టిన కేసులను ఎత్తివేస్తామని దేశ ప్రజలనుద్దేశించి టెలివిజన్ ఛానల్‌లో చెప్పడం జరిగింది. ఇది చెప్పి నిన్నటికి సంవత్సరం అయింది కానీ, కేసులు మాత్రం ఎందుకు డిత్‌డ్రా చేయడం లేదు? కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ఆదేశం ఇచ్చిన తర్వాత అది ఎందుకు అమలు చేయడం లేదు? చర్లపల్లి జైలులో అనేక మంది పి.జి చదివే విద్యార్థులు, పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు, దళిత విద్యార్థులు ఒక్కొక్కరి మీద ఇరవై, ముప్పై కేసులు పెట్టి జైళ్లలో ఉంచారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో ఆలోచించి ఆ కేసులను ఎత్తివేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా గతంలో విద్యార్థి నాయకుడిగా ఉన్నారు. వారి మీద కూడా అప్పుడు అనేక కేసులు ఉండేవి. విద్యార్థులు కొన్ని ఉద్యమాలలో పాల్గొంటున్నప్పుడు కొన్ని కేసులు నమోదవుతుంటాయి కాబట్టి మానవతా దృక్పథంతో ఆలోచించి చర్యలు తీసుకోవాలి. ఉద్రిక్త వాతావరణం వచ్చిన పరిస్థితులకు అనుగుణంగా కొన్ని సంఘటనలలో వారు పాల్గొన్నా, పాల్గొనకపోయినా కూడా విద్యార్థుల మీద కొన్ని అక్రమ కేసులుంటాయి, కొన్ని నిజమైన కేసులుంటాయి. కాబట్టి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ, ఆంధ్ర, కోస్తా ప్రాంతాలలోని విద్యార్థులందరిపైనా కేసులు విత్‌డ్రా చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉద్యమాలు, ఆందోళనలు చేస్తున్న సమయంలో చిదంబరం గారు రెండు, మూడు ప్రకటనలు చేశారు కానీ దాంట్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు. కనీసం విద్యార్థులపైన పెట్టిన కేసులైనా ఎత్తివేస్తే బాగుంటుంది. ఒక్కొక్క విద్యార్థిపైన యాభై, వంద, నూట యాభై కేసులు పెట్టారు. విద్యార్థులపైన పెట్టిన కేసులను ఎత్తివేయకపోతే మీరు వారిని పర్మినెంటు ఉద్యమకారులుగా తయారు చేసినవారవుతారు. విద్యార్థులపైన పెట్టిన కేసులను ఎత్తివేస్తే ఎవరి పని వారు చేసుకుంటారు. ఒకవేళ కేసులు ఎత్తివేయకుండా అలాగే ఉంటే వారు నిండా మునిగామని చెప్పి పర్మినెంటుగా విద్రోహకారులుగా తయారు కావడానికి అవకాశముంటుంది. అందువల్ల , వాళ్ల మీద ఉన్న కేసులను ఎత్తివేసి వాళ్ల పనులు వాళ్లను చేసుకోనిస్తారా, లేదంటే వాళ్లందరినీ ఉద్యమకారులుగా తయారు చేస్తారా అన్నది మీరే ఆలోచించాలి. దయచేసి విద్యార్థులపైన ఉన్న కేసులన్నింటినీ ఎత్తివేసి వారి భవిష్యత్తును కాపాడండి. కేసులను ఎత్తివేయమని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఈ సభలో కూడా ప్రభుత్వం ఒప్పుకొన్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు యువకులు కాబట్టి విద్యార్థుల పట్ల సానుకూలంగా స్పందించి వారిపైన ఉన్న కేసులను ఎత్తివేయడానికి తగిన నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. జయ ప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఇందులో మూడు అంశాలున్నాయి. మొట్ట మొదటిది శాంతి భద్రతలను కాపాడటం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం, ఎట్టి పరిస్థితులలో దీంట్లో రాజీ పడకూడదు. రెండవది, శాంతి భద్రతల పేరుతో మానవ హక్కుల ఉల్లంఘన జరగకూడదు. మూడవది, విద్యార్థులు చిన్న వయసులో ఆవేశంతో తెలియక కొన్ని తప్పులు చేసి ఉంటే పరిమితికి లోబడి వారిని ఉదార స్వభావంతో క్షమించాలి. ఏ నిర్ణయం తీసుకున్నా కూడా నాకు నచ్చకపోతే కేసులు పెడతాను, నచ్చితే వదిలేస్తాననే పరిస్థితులు ఎప్పుడూ ఉండకూడదు. The purpose of the government is to make it easy for the people to do good and difficult to do evil. మంచి చేయడాన్ని సులభం చేయాలి, చెడు చేయడాన్ని కష్టతరం చేయాలి. ఇవ్వాళ పరిపాలనంతా కూడా మంచి చేయడానికి కష్టం చేస్తున్నాం, చెడు చేయడానికి చాలా తేలికగా చేస్తున్నాం. దానిని దృష్టిలో ఉంచుకొని ఖచ్చితంగా చిన్న చిన్న కేసులున్నప్పుడు హింసకు పాల్పడనప్పుడు, విధ్వంసం లేనప్పుడు, తగలపెట్టడం జరగనప్పుడు, బలవంతంగా డబ్బులు వసూళ్ల

లేనప్పుడు ఖచ్చితంగా ప్రాంతాలకు అతీతంగా వివిధ రకాల ఉద్యమాలనే తేడాలు లేకుండా విద్యార్థులపైన ఉన్న కేసులను ఉపసంహరించడం మంచిది. అంతే కాకుండా ఇది అన్ని ప్రాంతాలకు, మతాలకు వర్తించాలి.

ఇంకొక విషయం ఏమిటంటే, ఒక బలమైన సిగ్నల్ ఈ హౌస్ నుంచి, ఈ ప్రభుత్వం నుంచి రావాలి. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, చట్టాన్ని చేతులోకి తీసుకుంటే ఎంత పెద్దవాడైనా, ఎంత రాజకీయ పలుకుబడి ఉన్నా........

(టి.డి.పి, టి.ఆర్.ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

మీ భావాలు మీరు చెప్పారు, నా భావాలు నన్ను చెప్పనివ్వండి.

MR.DEPUTY SPEAKER: Let the Hon'ble Member conclude. జయప్రకాష్ నారాయణ్ గారూ, కంక్లూడ్ చేయండి. Please conclude.

డా. జయ ప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, హింస గానీ, బ్లాక్ మెయిలింగ్ గానీ, దుడుకుతనం గానీ, విద్వేషాలు, రెచ్చగొట్టడం గానీ ఈ రాష్ట్రం, ఈ ప్రభుత్వం సహించదన్న స్పష్టమైన సంకేతాన్ని ఇవ్వవలసిన బాధ్యత ఈ సభకు ఉన్నది.

(అధికార పక్ష సభ్యుల నుండి చప్పట్లు )

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా ): అధ్యక్షా, మా రాజేందర్ గారు మాట్లాడేటప్పుడేమో ఒక్క నిమిషం సమయం ఇవ్వమన్నా కూడా ఇవ్వకుండా మైక్ కట్ చేశారు. వాళ్లకేమో ఇష్టం వచ్చినట్లుగా మైకు ఇస్తారు. ఇది చాలా పక్షపాత ధోరణి.

MR.DEPUTY SPEAKER: Harish Rao Garu, I have already given your member an opportunity to speak. He expressed his view point. Now, let the Minister speak.

శ్రీమతి పి. సబిత (హోం శాఖా మంత్రి): అధ్యక్షా, రాష్ట్రంలో గత కొంత కాలంగా తెలంగాణ ఉద్యమం గాని, సమైక్యాంధ్ర ఉద్యమం గాని జరిగేటప్పుడు ఆ ఉద్యమాలలో కొంత మంది విద్యార్థులు పాల్గొనడం, క్షణికావేశంలో కొన్ని సంఘటనలు జరగడం, ఆ రోజు జరుగుతున్న సంఘటనలను గురించి శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ప్రభుత్వ పరంగా కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. కేంద్ర మంత్రి చిదంబరం గారు ప్రకటన చేసిన తర్వాత శ్రీకృష్ణ కమిటీ నియామకం వరకు ఉన్న కేసులను మాత్రమే పరిశీలించే అవకాశముంటుంది. తర్వాత మళ్లీ విద్యార్థుల మీద గాని, యువకుల మీద గాని కేసులు రిజిష్టర్ అయి ఉన్నాయి కాబట్టి అవి కూడా పరిశీలిస్తే బాగుంటుందనే ఆలోచన ప్రభుత్వ పరంగా చేయడం జరిగింది. ఇందులో కొంత జాప్యానికి కారణం కూడా అదేనని సభకు మనవి చేసుకుంటున్నాను. అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు, ఇతరులు కూడా ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేయడం, ఆ రోజు ముఖ్యమంత్రి గారు తప్పకుండా దీనిని పరిశీలించాలనే ప్రయత్నంలో భాగంగా శ్రీకృష్ణ కమిటీ నియమకానికి ముందు వరకే అయితే ఇంకా కొంత మంది విద్యార్థులు మిగిలిపోతున్నారు కాబట్టి ఏ రోజైతే అనౌన్స్ చేస్తున్నామో అంతవరకు

తీసుకోవాలనే ఆలోచనతో సెప్టెంబర్ నెల వరకు తీసుకునే దాంట్లో భాగంగా పరిశీలించడానికి కొంత సమయం పట్టింది.......

(టి.డి.పి సభ్యులు డా.నాగం జనార్ధన్ రెడ్డి గారి నుంచి అంతరాయం )

MR.DEPUTY SPEAKER: How can you interrupt when the Hon'ble Minister is making a statement? జనార్ధన్ రెడ్డి గారూ మీరు కూర్చోండి. మీ కోరిక మేరకు మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు.

శ్రీమతి పి. సబితః ప్రభుత్వం తీసుకున్న చర్యలను సభ ముందు ఉంచడానికి మీరు సమయం ఇస్తే స్టేట్‌మెంట్ రూపంలో ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు లేచి విద్యార్థులపైన ఉన్న కేసులన్నింటిని ఎత్తివేయాలని అన్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ప్రభుత్వం తరఫునుంచి స్టేట్‌మెంట్ ఇస్తామని ఒప్పుకున్నారు కాబట్టి దయచేసి మీరు సహకరించండి. Government has come forward to make a statement.

(గౌరవ సభ్యులు డా.నాగం జనార్ధన్ రెడ్డి, శ్రీ మోత్కుపల్లి నర్సింహులు, శ్రీ టి.హరీశ్వర్‌రావు, శ్రీ అక్బరుద్దీన్‌ల నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీరు స్టేట్‌మెంట్ చదివిన తర్వాత చెప్పాలి కదా, ముందే ఎట్లా చెప్పగలుగుతారు? స్టేట్‌మెంట్‌లో ఏముందనేది మీరు చెప్పలేరు కదా? That is not appropriate. Government has come forward and announced on the floor that they will make a statement. They have come forward to make a statement.

ఉ.11.10

Government has agreed to make a statement.

SRI AKBARUDDIN OWAISI: Sir, our issue should also be included in that Statement.

MR. DEPUTY SPEAKER : The Government has come forward to make a statement on this issue. During the Tea-Break, I will discuss about this with the Minister and I will inform it to the House stating the time at which the statement was going to be delivered. I will inform it to the House. ఈ రోజు టీ బ్రేక్ సమయంలో నేను టైమ్ ఫైనలైజ్ చేసి చెపుతాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, what about our demand? is it going to be addressed in the statement? Our 150 students arrested during the recent communal riots in Hyderabad are lying in jails and their career and future are in danger. Rowdy Sheets and History Sheets have been opened against them. When an issue of Muslims comes up, no one comes to their rescue. Our cases also should be withdrawn and justice should be done on both sides. The Home Minister has not responded to that.

MR. DEPUTY SPEAKER : You have to wait for that. Government has agreed to give a statement. Let the statement be read in the House. Then only you can comment on that. The Government will respond. First, let the Government make a statement on the issue. Your issue was not even included in today's adjournment motions.

SRI AKBARUDDIN OWAISI: Sir, It is true that the issue was not included in the adjournment motions today but our demand is that when cases of other students are being withdrawn, our cases of 410 Muslims which include 150 students also should be withdrawn. Let the Home Minister respond to it.

(Repeated interruptions)

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, తమరు సమయం ఇచ్చినప్పుడు సభలో స్టేట్‌మెంట్ చేయడం జరుగుతుందని హోం శాఖ మంత్రి గారు క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది. నేను ఓవైసి గార్కి మనవి చేసేది ఏమంటే, every Member's sentiment is respected and regarded. Sir, first the statement be given by the Hon'ble Minister. If any other suggestion is there, let them come in the proper form.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER : That is very fair. First, let the statement be made

SRI AKBARUDDIN OWAISI: Sir, let the issue of withdrawal of cases on innocent Muslim youth be also included in the Home Minister's Statement. When Rowdy Sheets and History Sheets are opened against Muslim youth, will their career and future not be spoiled?

MR. DEPUTY SPEAKER: Owaisi Saheb, you should first give a chance to the Government.

SRI AKBARUDDIN OWAISI: Sir, Muslim students are not being permitted to write their exams. Are the Muslim students not students? More than 20 cases have been booked on each student. Each Muslim student is being forced to pay Rs.1.50 lakhs towards bail. Why the issue of our students is not being taken up? Are their careers not important?

MR. DEPUTY SPEAKER: All students and their careers are important to all the Members.

The House then adjourned for 15 minutes.

(The House then adjourned at 11-15 AM for a break for 15 minutes)

ఉ.11.40

( విరామానంతరం సభ తిరిగి **11** గంటల **48** నిమిషాలకు ప్రారంభమైంది.)
(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు. )

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

( టి.ఆర్.ఎస్. పక్షానికి చెందిన సభ్యులు శ్రీ టి. హరీష్ రావు, శ్రీ కె.టి. రామారావు, శ్రీ ఇ.రాజేందర్ తదితర సభ్యులు స్పీకరు గారి పోడియంలో నిలబడి ' విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి ' అంటూ ' ప్లకార్డులను చూపుతూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

డా. నాగం జనార్దన రెడ్డి (నాగర్ కర్నూల్): విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలి.

SRI AKBARUDDIN OWAISI: Sir, Rowdy Sheets and History Sheets have been opened against innocent Muslim youth in connection with the recent communal riots in Hyderabad. On account of which their career and future are in danger and they will not be able to get police clearance for the purpose of employment, obtaining passports etc. Their cases also are required to be withdrawn.

MR. DEPUTY SPEAKER: I request all the Hon'ble Members to go back to their seats. You have to co-operate with me. I can't run the House like this. I request all the Floor Leaders to come to my Chambers. Let me talk to you all.

House is adjourned for half an hour.

(The House then adjourned at 11.49 AM)

మ.12.30

(The House met at 12.38 p.m. with the Hon'ble Deputy Speaker in the Chair)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(MEMBERS BELONGING TO THE T.R.S. PARTY RUSHED TO THE PODIUM AND STARTED RAISING SLOGANS like " విద్యార్థుల మీద పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి............" " విద్యార్థుల మీద పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలి.............. "

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రాష్ట్రంలోని రైతులెదుర్కొంటున్న సమస్యల గురించి మీ అందరికీ తెలిసిందే. అధిక వర్షాల వల్ల, వరదల వల్ల రైతులకు ఏర్పడిన సమస్యల గురించి ఈ రోజు చర్చించాలని అందరూ కోరితే ప్రభుత్వం కూడా స్పందించి క్వశ్చన్ అవర్ లేకుండానే ఆ అంశాన్ని చర్చింటానికి ఒప్పుకోవటం జరిగింది. కాబట్టి మనం ఆ అంశాన్ని ముందుగా చేపట్టి చర్చించటం ద్వారా ఈ రోజు రాష్ట్రంలో ఉన్న రైతుల సమస్యల పరిష్కారం కోసం ఒక మంచి మెసేజ్ అందించగలుగుతాం. దయచేసి కోఆపరేట్ చేయండి. I am assuring the House that the Government will make a Statement. You should cooperate.

ఖచ్చితంగా నేను మీకు ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ ఇప్పించే ఏర్పాటు చేస్తాను. దయచేసి కోఆపరేట్ చేయండి.

(ఎమ్.ఐ.ఎమ్. సభ్యులచే అంతరాయం )

(MEMBERS BELONGING TO T.R.S. PARTY CONTINUED RAISING SLOGANS)

మ.12.40

MR. DEPUTY SPEAKER: Rajender garu, please advise your Members. The Hon'ble Chief Minister wants to make a Statement. సభా మర్యాదలు, సభా గౌరవాన్ని మనం కాపాడుకోవాలి .

(తమ ఫ్లోర్‌లీడర్ సూచన మేరకు పోడియం దగ్గర ఉన్న టి.ఆర్.యస్. సభ్యులు వెనక్కి వెళ్లి తమతమ సీట్లలో ఆశీనులయ్యారు.)

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): అధ్యక్షా! నిన్న బిఏసిలో తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రంలో రైతులకు సంబంధించిన సమస్యల మీద నేడు సభలో చర్చించాలి. రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల ఎకరాలలో పంట నష్టం వాటిల్లింది. దీనికంటె ముందు వచ్చిన నాలుగు సైక్లోన్స్ మూలంగా, వాటికి ఏ పేరు పెట్టినా, వరదలు వచ్చి రైతులకు విపరీతమైన నష్టం కలిగింది. సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని, మనం ఈ రోజు క్వశ్చన్ అవర్‌ను కూడా రద్దు చేసుకుని దీని మీద చర్చించాలనుకున్నాం . నిన్న బి.ఏ.సి. లో కూడా రాజేందర్‌గారు చెప్పినపుడు – రైతు సమస్యల మీద చర్చించిన తర్వాత, విద్యార్థుల మీద పెట్టిన కేసుల విషయంపై ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ కావాలంటే ఇప్పిస్తామనే హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థుల మీద కేసులు పెట్టి వారిని వేధించాలనే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి గానీ, లేకుంటే పోలీసులకు గానీ ఏమీ లేదు. నేను కూడా ఒక విద్యార్థి నాయకునిగా ఉండే నేడు ఈ స్థాయికి ఎదగడం జరిగింది. నేను కూడా ఉస్మానియా యూనివర్సిటీ, నిజాం కాలేజీలో చదువుకున్న వాణ్ణే. విద్యార్థులపై పెట్టిన కేసులకు సంబంధించి ప్రభుత్వం స్పష్టంగా ఒక స్టేట్‌మెంట్ చేస్తుంది.

శ్రీ టి. హరీష్‌రావు (మైకు లేకుండా) : మాకు స్టేటుమెంటు అవసరం లేదు, కేసులన్నింటినీ ఎత్తేస్తామని చెప్పండి చాలు .

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: హరీష్‌రావుగారూ, ప్రభుత్వానికి ఒక పద్ధతి/ప్రొసీజర్ ఉంటుంది. కేవలం ఒక స్టేటుమెంట్ చేసి కేసులన్నీ ఎత్తేస్తున్నామని చెబితే, అవి కోర్టులో తిరస్కరింపబడే ఆస్కారం కూడా ఉంది, ఊర్కనే ఎత్తేస్తున్నామని చెబితే సరిపోదు. కేసుల ఎత్తివేతకు సంబంధించి కోర్టులు కూడా వారి అభిప్రాయం ఇవ్వవలసిన అవసరం ఉంది. మైనారిటీ స్టూడెంట్స్ విషయాన్ని ఓవైసీ గారు ప్రస్తావించారు. మైనారిటీస్‌కు సంబంధించి సోమవారం నాడు ఒక క్వశ్చన్ ఉంది. వీటన్నింటికీ సంబంధించి మినిష్టర్ గారు ఒక స్టేట్‌మెంటు ఇస్తారు, ప్రభుత్వం ఏమి చేస్తుందో చెబుతారు. We will tell you what the Government will say. Once the Statement from the Minister comes, you give your opinion. There is a listed question on minorities students on Monday. I do not know whether you are aware

or not. You will get an answer. రైతులకు సంబంధించిన సమస్య అతి పెద్ద సమస్య కాబట్టి I request the T.R.S. Members to co-operate. రైతుల సమస్యపై చర్చించిన తర్వాత we will ask the Minister to make a Statement. మినిష్టర్‌గారు స్టేటుమెంటు ఇచ్చిన తర్వాత మీ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చు. ఇప్పటికే హౌస్ మూడు గంటల పాటు స్తంభించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటికే 25 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వెల్లడైంది. రాష్ట్రంలోని ఏడెనిమిది జిల్లాలు ఈ నష్టానికి గురయ్యాయి. దయచేసి అందరూ కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు (మైకు లేదు) ః సార్, మాకు ఒక నిముషం మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR.DEPUTY SPEAKER: How can we do that? There is an established procedure. Hon'ble Chief Minister has made an appeal to you based on the discussion that took place in the BAC yesterday. You all have agreed on this. All of you have agreed on this. రైతులకు సంబంధించింది ప్రధానమైన సమస్య అని మనమందరమూ అంగీకరించిన తర్వాత ఈ రోజు క్వశ్చన్ అవర్‌ను రద్దు చేసి దాని మీద చర్చించాలని అనుకున్నాం . దయచేసి సహకరించండి. మినిష్టర్‌గారు స్టేటుమెంటు ఇచ్చిన తర్వాత మీరు చెబుతున్న దాని మీద మాట్లాడుదాం . You should co-operate.

SRI AKBARUDDIN OWIASI : Sir, a large number of cases have been booked on innocent Muslim youth during the recent riots in Hyderabad. We demand that this issue may also be included in the Hon'ble Home Minister's Statement.

MR.DEPUTY SPEAKER: Owaisi Saheb! Your point has already been accepted by the Hon'ble C.M. Discussion will certainly be held on it. Your opinion has already been taken into consideration.

(At that juncture, Members belonging to T.R.S. and M.I.M. party rushed to the Podium and started arguing with Hon'ble Dy. Speaker with regard to lifting of the cases against the students).

MR.DEPUTY SPEAKER: I think the State is going into crisis. రైతుల సమస్యల మీద చర్చించాలని ప్రజాప్రతినిధులందరూ కోరుకుంటున్నారు. రైతుల సమస్యలను చర్చించడానికి ఈ వేదికను ఉపయోగించుకుంటే ఒక మంచి మెసేజ్ వెళుతుంది. We should discuss on farmers issue as endorsed in the B.A.C. yesterday. B.A.C. has taken a very clear stand.

SRI AKBARUDDIN OWAISI: Sir, Rowdy Sheets and History Sheets have been opened against innocent Muslim youth. Muslim youngsters are languishing in jails and facing great inconvenience. Let this issue also be included in the Home Minster's Statement.

MR. DEPUTY SPEAKER: Owaisi Saheb! Hon'ble C.M. has already responded to it. Home Minister will make a Statement on that. Now let us take up farmers issue.

SRI AKBARUDDIN OWAISI: Let our issue also be included in it.

MR.DEPUTY SPEAKER: Please go back to your seats. This is not proper. You are leaving me no choice. రాష్ట్రంలో అతిపెద్ద సమస్య రైతుల సమస్య . ఈ సభలో రైతుల

సమస్యలను ప్రస్తావించకపోతే ఎలా? ప్రభుత్వం ముందుకు వచ్చింది, Government has accepted to make a Statement. Please co-operate.

SRI AKBARUDDIN OWAISI: Rowdy Sheets and History Sheets have been opened against our youth. Please withdraw the same.

MR.DEPUTY SPEAKER : That issue will come up in the Home Minister's Statement.

(ఈదశలో... పోడియం దగ్గర ఉన్న టి.ఆర్.యస్. సభ్యులు – విద్యార్థుల మీద అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తేయాలి, అక్రమ అరెస్టులతో తెలంగాణా ఉద్యమాన్ని ఆపలేరు .. అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.)

MR.DEPUTY SPEAKER : సియం గారు కూడా చెప్పారు. రైతుల సమస్యల మీద ప్రధానంగా చర్చించాలని మనమందరమూ ఒక నిర్ణయం తీసుకున్నాం . సభను ఈ విధంగా స్తంభింపజేయడం ఏ మాత్రం సబబు కాదు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న అతిపెద్ద సమస్య రైతాంగానికి సంబంధించిన సమస్య . రైతుల సమస్యల గురించి ఈ రోజు మనం ఇక్కడ మాట్లాడాలి.

( At that juncture, T.D.P. Members trooped into the Well and started raising slogans) "విద్యార్థుల మీద పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తేయాలి" .. అంటూ నినదించారు.)

MR.DEPUTY SPEAKER: I cannot run the House like this.

The House is adjourned to meet again tomorrow at 9 a.m.

(The House then adjourned at 12.50 p.m. to meet again on 11.12.2010 at 9 a.m.)